# ధుమాలమ్మ ఓఘాయిత్యం

-భమిడిపాటి కామేశ్వరరావు

నాలుగు వేళ్ళూ నోట్లోకి వెళ్ళాలంటే చివరికి రెండు ముక్కలేనా నోట్టో లేకపోతే చిక్కుగదా అనే నమ్మకంతో ( ఆ నమ్మకం ఇప్పడు కొంత మరమ్మతు చేయించాలి) వెనక నేను నగరంలో యథాశక్తి చదువు చెప్పకుంటూ ఉండే వాణ్ణి. పరాయి గ్రామం అవడం చేత, అక్కడ ఒకరి మేడ కొట్టు మాట్టాడుకుని, నేను ఒక్కణ్ణీ అందులో మకాంగా ఉండే వాణ్ణి- ఒంట్రెత్తుతనం నాకు అసహ్యం అయినా ఒంటరిగా ఉండడం ఇష్టం చొప్పన, మా మామకి ఆ వూళ్ళో ఏదో 'వ్యవహారపు పని' ఉండి ఆ టైములో అక్కడికి ఓసారి వచ్చాడు.

వచ్చి, సరే, నా కొట్లోనే బసచేశాడు. పూటకూళ్ళ యింట్లోనే మేం మూతి తుడుచుకునే వాళ్ళం. రోజంతా అతను వ్యవహారం చూసుకుని నిశోయిం తరవాత ఇల్లు వెతుక్కుంటూ వచ్చేవాడు. అందుచేత మేం కసిదీరా కబుర్లు చెప్పుకోడానికేనా వీలు లేకపోయింది. ఒకనాడు పొద్దున్న స్నానాదికం అయిం తరవాత అతను ''మరి పని పూర్తి అయింది. వెడతాన్నా,'' అన్నాడు. ''సరేలే మునిగిపోలేదు. ఉండవోయ్!'' అన్నాను. అతను ''అల్లా కాదురా'' అన్నాడు. ''అట్టైతే, మంచి మాట చేసుగుని, పది గంటల రైల్లో కొట్టేద్దుగాన్లే'' అని అతన్ని ఆపుచేశాను. నేను నా చిన్న కుర్చీ మీద కూచున్నాను. అతను పెట్టె సర్దడం మానేసి పడక కుర్చీలో వెన్ను వాల్చాడు. ''మళ్ళీ ఎన్నాళ్ళకో కలుసుగోడం, ఏమన్నా మాట్టాడుకోవచ్చని ఆగమన్నాను, మామా!'' అన్నాను. అని కొంతసేపు మా సంసారపు గొడవలు స్మరించుగున్నాం. ''ఏమిటో ఇల్లానే ఉంటూంటుందిరా! ఏం.జరగవలసి ఉందో! కానీ!''



**అతను:** సరేగాని, అన్నట్టు జ్ఞాపకం వచ్చింది, ఈ యింటావిడ పేరేమిటి

**నేను:** ధుమాలమ్మగారు.

**అతను:** నేను ఇందాకా నూతి దగ్గరికి వెళ్ళినప్పుడు ధుమాలమ్మని చెయ్యి పట్టుకుని నూతికి ఎడంగా లాక్కెడుతున్నాడు. ఆవిడ ముగుడా అంతే అయి ఉంటుంది.

**నేను:** మరే మామా, మామూలే. ఆయన పేరు సరప్ప ఆవిడ నూతులో పడ తానని బెదిరిస్తూన్నప్పుడల్లా ఆయన అల్లా బతిమాలుకుని ఆవిణ్ణి వెనక్కు లాక్కెడుతూంటాడట.

**అతను:** కారణం

**నేను:** బ్రహ్మకి తెలియాలి. వాళ్ళకి పడదుట. అనుదినం [illegible]ష్టాష్టకం పోరు!

**అతను:** ఆమాత్రం పడకపోడం, పోరూ, ఎక్కడ పడితే అక్కడ ఉంటాయి. ఇంట్లో పిల్ల ఒకర్తున్నట్టుంది. ఆ పిల్లెవరు కూతురా


**నేను:** ఆవిడ పేరు మణెమ్మ, ఆవిడ ధుమాలమ్మగారి చెల్లెలి కూతురుట. వీరు దగ్గిరికి తీసుకుని పెళ్ళీ పేరంటం జరిపారు.

**అతను:** అది సరప్పకి అట్టే ఇష్టం లేదేమో!

**నేను:** లేదనే విన్నాను, నేను. తన తమ్ముడు కొడుకుని తమరు పెంచుగుని ఉండవలసిందని ఆయిన ఊహట.

**అతను:** ఇంకేం ఆ మాట ధుమాలమ్మకి కిట్టదన్న మాట

# కాటూరి వ్యంగ్య వైభవం



వ్యంగ్యాన్ని, సునిశిత హాస్యాన్ని అటు పద్యం లోను, ఇటు గద్యంలోనూ నిండుగా, నిర్మోహ మాటంగా పోషించి ఔననిపించుకున్న కొద్ది మందిలో స్వర్గీయ కాటూరి వెంకటేశ్వరరావు ఒకరు. సాటి దర్బారీయుడైన (కృష్ణా పత్రిక) జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి గారు 1936లో ''సాహిత్య శిరోమణి'' పరీక్షకు హాజరయి ఫెయిల్ అయ్యారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ''పరీక్ష తప్పినా నువ్వు శిరోమణివే'' అంటూ జలసూత్రంపై అయిదు పద్యాలు రాసి సమర్పించారు. అందులో ఒక ఆణి ముత్యం-


చుళుకీకృత కాఫీ టీ
జలనిధి! ఖిల్లీ సహస్ర చర్వణ చణ! నిర్మల ధూమోజ్వలపరివే
స్టల సన్మూర్తీ! సిజర్సు సారజ్ఞ మణీ!


1942లో సంక్రాంతి పర్వదినాన గుడివాడ పౌరులు కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారికి గజారోహణోత్సవం జరిపారు. ఈ సభలో కాటూరి వారు చదివిన పద్యాలు వారి వ్యంగ్య వైభవానికి గీటు రాళ్ళు. ఆ నవరత్నాలలోంచి ఒక ఉదాహరణ.

పాయక నీ పయింపులు పద్యములల్లెడి వేళ ''సత్య నా
రాయణ'' యంచు బ్రాసమున యందిడి మీదులు చూడకుండ నీ
వే యొక ప్రాస దాన మిడ నెంచి కదా రచయించు చుంటి ''రా
మాయణ!'' మెంత నేర్పరివిరా స్తుతి లోభము నీకె చెల్లురా.

నేను: ఎల్లా కిట్టుతుందీ, ఆస్తి ఆవిడ పేరనే ఉన్నప్పుడూ!
**అతను:** సరప్ప కేవలం 'ధవ్వా' అన్న మాట
నేను: నఖశిఖపర్యంతం! అంచేత, తణకాలూ తాకట్లూ చూసుగోడాని

కయితేం, పొలాల మీది కెళ్ళి అయి వేజీలూ అంబారాలు నొల్లుకుని ఇంటో వేసుగోడానికయితేం, మంచికయితేం, చెడ్డ కయితేం వీధులో పనీ ఇంటో పనీ అన్నీ ఆవిడ ఆహోరించుగోవలిసిందేగాని, ఆయన పూచిక పుల్లంత సాయతా



## జలసూత్రం

పేరడీ శాస్త్రిగా ప్రసిద్ధికెక్కిన జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రిగారి హాస్యం సునిశితమైనది. చురుక్కు మనిపించేది. అసమాన ప్రతిభతో ఆయన ప్రముఖ కవులను వ్యంగ్యంగా అనుకరిస్తూ పేరడీలు చెబుతుంటే ''ఈ టెక్నిక్ ఎక్కడ నేర్చారు. ఎలా నేర్చారు'' అని ఎవరైనా ఆశ్చర్యంగా అడిగితే ''మా నాన్నగారి దగ్గర నేర్చుకున్నానని'' చెప్పేవారు. నిజమే కాబోలు అని నమ్మేటంతలో - ''తెలుగు వాళ్ళలో నాలాంటి పేరు ఎవరికైనా వుందీ'' అని అడిగేవారు. నిజంగానే ఆ పేరు అరుదైనదే కనుక, లేదు అని చెప్పక తప్పదు ఎవరికైనా. ''కృష్ణశాస్త్రి అనకుండా మా నాన్న బెంగాలీలను పేరడీ చేసి నాకు రుక్మిణీనాథ శాస్త్రి అని పేరు పెట్టారు. నిజానికి నాకు, కృష్ణశాస్త్రికీ తేడా లేదు.''- అనే వారు.

'జలసూత్రం' అనే మీ ఇంటి పేరు కూడా

తమాషాగానే వుందండీ అంటే- ''హెచ్ టు ఒ'' ఫార్ములా మా వాళ్లే కనిపెట్టారట. అందుకే ఆ పేరు వచ్చిందని నమ్మకంగా చెప్పి నవ్వించేవారు.

కూడా లేదుట. అందుకనే, ఆయన్ని- శాస్త్రం చెప్పిన తరవాయిగా- ధుమాలమ్మ పెనిమిటి అంటే తప్ప ఎవ్వరూ ఎరగరు. అతనికి పొడుం పీల్చడంలో ఉండే రకాలు మాత్రం క్షుణ్ణంగా వచ్చుట. ఆ రకాలన్నీ అతని మొహం మీదే చూడచ్చు.

**అతను:** పాపం! అమాయకుడు రోజూ ఆవిణ్ణే బతిమాల్తాడే! రోజూ పడతాననేది ఎన్నటికీ పడదని ఎరగడు.

**నేను:** నేనూ అదే చూస్తున్నాను, మామా. నాకు ఇక్కణ్ణించి మరోచోటికి చంపాయించెయ్యాలని ఉంది. ఆవిడ నూతులో పడాలని అదుగో ఇదుగో అని ఆర్నెల్లనించి పట్టుట. వెనక వీళ్లింటో నుయ్యి, పడడానికి ఎంతమాత్రం వీలైంది కాకబోబట్టి అది పూడిపించేసి, ఆవిడ ఇప్పుడున్న నుయ్యి దింపించిందని పుకారు. నుయ్యి ఇరుకై పోయి మనిషి ప్రాణాలు మధ్యదార్లోనే పోతే, జల మరణ పుణ్యం ప్రాప్తించదని ఆవిడ మతంట.

**అతను:** వెనకటికి ఓ పూర్వసువాసిని తన ఆడ పడుచు మీద తట్టుగా లేసుగొచ్చి, తమరి దొడ్లో ఉన్న వరల నూతిలో దూకపోయి పైనే చిక్కడి ఊరుకుందిట-


లైంగిక బలహీనతా? విచారించకండి.

చిన్నతనంలో అసాధారణ చర్యలవల్ల వయస్సు పైబడినట్లు లేదా శారీరక బలహీనత లేదా నరముల బలహీనత మొ. వాటికై వెంటనే

డా. రాణా గని

సెక్స్ స్పెషలిస్టను (ప్రభుత్వ రిజిస్టర్డ్) సంప్రదించండి.



నేడే విచ్చేసి ప్రత్యేకమైన ట్రీట్‌మెంట్‌తో శక్తిని అధికం చేసుకోండి.
సమర్థవంతమైన వైద్యంతో అతని సామర్థ్యం తెలుసుకోండి.

సంప్రదించు వేళలు: ఉ.9.00 గం. నుండి మ. 1.00 గం. వరకు, సా 5.00 గం. నుండి 8.30 గం. వరకు

ఆదివారం: ఉ.9.00 గం. నుండి మ. 2.00 గం. వరకు

రాణా డిస్పెన్సరీ

ఇంకనూ వివరాల కొరకు సంప్రదించండి లేదా వ్రాయండి:

1. మొదటి అంతస్తు, నెం.3-4-692/సి, (ఆజమ్ సప్లయింగ్ కంపెనీ బిల్డింగ్ ప్రక్కన) నారాయణగూడ చౌరస్తా, బర్కత్‌పురా రోడ్, హైదరాబాద్, ఫోన్: 6509240 (R) : 6579244

2. ఇంటి నెం.2-1-392/1/3/8/1, నల్లకుంట చౌరస్తా, వి.ఎం.ఎస్.కళాశాల ఎదురుగా, హైదరాబాద్ - 500 044.

ఒళ్లి పొడుం బిరడాలాగ- అప్పుడు, ఎండు కొబ్బరి కాయ పెంకు బద్దలు కొట్టినట్టు ఆ పై వరలన్నీ బద్దలు కొట్టి ఆవిణ్ణి విడిపించారట.

**నేను:** వెనక, ఈవిడ చలి అని కొన్నాళ్ళూ, చట్టుబండలని కొన్నాళ్ళూ, కాలు బెణికిందని కొంతకాలం, ముగుడు ఊళ్ళో లేడని కొన్ని రోజులూ జాప్యం చేసిందట గాని, ఈ మధ్య చాలామంది పరిచయులతో రూఢిగా పడతానని చెబుతోందిట, పైగా, ఎక్కడా చెప్పద్దని ప్రతివాళ్ళచేతా కేటాయింపుగా చేతులో చెయ్యి వేయంచుగుని, ఊరందరితోనూ తనే చెప్పిందట.

**అతను:** అంతమంది పెద్దల దగ్గిర తనే చేసిన శపథం తను నిలబెట్టుగో లేకపోతే, మళ్ళీవెళ్లి వాళ్ల మొహం ఎల్లా చూడడం అని ఆవిడ భయం అయి ఉంటుంది. అదీ గాక, వాళ్ళంతా తనని ఎంతమాత్రం స్త్రీత్వం గాని, మాట నిజాయితీ గాని లేని వ్యక్తి కిందగట్టి తేలిక చేస్తారని ఆవిడ సంకల్పం బహుశా.


**నేను:** ఏమో! ఆవిడ ఎప్పుడో ఓఘాయిత్యం చేస్తుందనుకుంటాను మామా.

**అతను:** నే అల్లా అనుకోను. ఆయన అల్లా వెనక్కి లాగుతూన్న కొద్దీ ఆవిడ అల్లా ముందుకి సాగుతూంటుంది. లాగుడు లేని సాగుడు ఉండదు, తెగ సాగుడు అంతకన్నా ఉండదు. కొందరు దెబ్బలాటల్లో మధ్యవర్తులు ఆపు చేస్తూన్న కొద్దీ, ఎదర పార్టీ మీద ఎగురుతుంటారు- అవతల్నించి తగిలే దెబ్బలు ఎల్లానూ ఉండవని వాళ్ళకి తెలుసును గనుక, అయ్యా తీర్చిన కొద్దీ అములు ఎక్కువ!

**నేను:** నిజమేస్మీ, కొందరు రోగులు ఇంట్లో ఊరుకోమనే వాళ్ళు ఉంటున్న కొద్దీ మూలుగు అధికం చేస్తుంటారు.

అంచేత, ఆవిణ్ణి ఎవరేనా నూతులోకిగెంటాలి గాని, ఆవిడ ఉరకదు, నాదీ పూచీ.

## బంధుమిత్ర సమేత



హాస్య బ్రహ్మగా ప్రసిద్ధి కెక్కిన స్వర్గీయ భమిడిపాటి కామేశ్వర రావు గారు, వారి సమకాలీకులు ప్రసిద్ధ కవి. రచయిత అయిన శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు కలసి రాజమండ్రిలో ఒక విందు భోజనానికి వెళ్ళారట. పంక్తిలో ఇద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు. విస్తళ్ళు వేశారు గాని ఎంతకూ పదార్థాలు వడ్డించడం లేదు. కొంతసేపు చూసి విసుగెత్తిన భమిడిపాటి వారు- ''అయ్యా వీరు తమ ఆహ్వానంలో బంధుమిత్ర సమేతంగా... అని రాయనే రాశారు. మనం బంధుమిత్రులతో వచ్చామే గాని వారు పిలిచినట్టు సమేతంగా రాలేదు. సమేత అంటే మన మేత మనమే తెచ్చుకోవాలని వారి భావమేమో'' అన్నారట. వారి ఛలోక్తిని మందలింపుగా స్వీకరించి ఇంటి వారు వెంటనే వడ్డనలు సాగించారు.


## దీపావళి శుభాకాంక్షలు

**ఉత్తరకోస్తా జిల్లాల ఆశాజ్యోతి, కర్షక, ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవేత్తల స్నేహశీలి, విశ్వాసపాత్రుడు, మార్గదర్శకుడు అయినటువంటి మైత్రికృష్ణ ఫైనాన్స్ లిమిటెడ్ విశాఖపట్నం, రిజిష్టర్డ్ మరియు కేంద్ర కార్యాలయము చేసుకొని స్వంత భవనములో ఉజ్వల భవిష్యత్‌వైపు అచంచల దీక్ష, పట్టుదల, విశ్వాసముతో ప్రయాణిస్తూ అతికొద్ది కాలములోనే తమ ప్రాముఖ్యాన్ని నలుదిశలా చాటిచెపుతూ, సేవాభావంతో, నిజాయితీతో పని చేస్తూ ఎంతో మంది పారిశ్రామికవేత్తలకు, వ్యాపారవేత్తలకు, రైతులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు మంచి మార్గాన్ని చూపిస్తూ అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్నటువంటి సంస్థ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రాజెక్ట్, మేనేజ్‌మెంటు కన్సల్టెన్సీలో అత్యుత్తమ సంస్థ. నమ్మకము, భద్రత, అభివృద్ధిల మేలుకలయికతో ప్రజాభిమానం చూరగొన్న మీ**

క్రియాశీల దృష్టి గల స్నేహపూర్వక సంస్థ

# మైత్రి కృష్ణ

ఫైనాన్స్ లిమిటెడ్



హెడ్ఆఫీస్: అనురత్న కమర్షియల్ కాంప్లెక్స్, 5వ ఫ్లోర్, ద్వారకానగర్, 4వలేన్, విశాఖపట్నం-16. ఫోన్:(0891) 540566, ఫాక్స్:540522.
రీజనల్ ఆఫీస్: 4-6-509, 1వ ఫ్లోర్, ఇసామియాబజార్, కోటి, హైదరాబాద్-500 027. ఫోన్:4652886, 4735266.




చైర్మన్
**చెరుకూరి క్రిష్ణప్రసాద్**
ఎం.టెక్., పి.జి.డి.ఎమ్.,

మేనేజింగ్ డైరెక్టర్
**గంట అప్పలనాయుడు**
ఎం.కాం., ఎమ్.బి.ఏ., పి.జి.డి.సి.ఎస్., బి.ఎల్.,

## కా. రా. గారి చమత్కార మిరియాలు

సమయస్ఫూర్తి, వాక్పటిమ, సహజ చమత్కార సంభాషణతో ఎదుటి వారిని యిట్టే చిత్తు చేయడం స్వర్గీయ భమిడిపాటి కామేశ్వరరావు గారి స్వార్జితాలు. ఒకసారి ఆయన సాహిత్య సభలో ప్రసంగించడానికి వెళ్ళారు. అక్కడ కొందరు వక్తలు రచనలో శబ్ద చమత్కారముంటే చాలు, అది ఉత్తమ రచన అవుతుందన్నట్టు మాట్లాడారు. అది విన్న భమిడిపాటి వారు ''అయితే మీ లెఖన చూస్తే మా బావమరిదీ గొప్ప కవే!'' అన్నారు. తన వాదనను సాగిస్తూ- ''ఎందుకంటే మా బావమరిది ఆ మధ్య మా ఇంటికి భోజన సమయంలో వచ్చాడు. నా పంక్తిన భోజనానికి కూచున్నాడు వాడు. భోజనం చేస్తూ ''చారుగా చారుగా చారుగా'' అన్నాడు. అతని ధోరణి వాళ్ళ సోదరికి అర్థం కాలేదు. నేను అర్థం చేసుకున్నాను కనుక వివరించాను. చారుగా అంటే బాగా, చారు అంటే చారు, కాచారుగా అంటే తయారు చేశారుగా అని వాని మాటలకు



అర్థం. ఇప్పుడు చెప్పండి. మా బావమరిది గొప్పకవే అంటారా'' ముగించారు వాదించిన వక్తలతో సహా అంతా నవ్వుకున్నారు.

**నేను:** (గడియారం కేసి చూసి) అబ్బే తొమ్మిదింబావు! నువ్వు మరి ఆగనన్నావు! హోటలికి పోయి లంఖణం చెడగొడదాం నడు. పట్టుపంచ కట్టుకో. నేను కిందికెళ్ళి కాళ్ళు కడుక్కొస్తాను అని లేచి, నేను అద్దం ఎదుట కూచుని కొంచెం ఏదో అభినయించి, పై మీద రుమాలు వేసుగుని, మేడ మెట్లు ఓటి దిగి, రెండో దాని మీద పాదం పెట్టేసరికి, దభేలుమని ఊరంత శబ్దం అయింది. నా గుండె గుభేలుమంది. పడ్డది నేనా, మేడా అనిపించింది. ఒక్క క్షణం నేను నిశ్చేష్టుణ్ణయిపోయి (అప్పుడప్పుడే చెప్పుగున్న సంగతులు స్మరణకి రావడం వల్ల) నిదానించి వెనక్కి తిరిగి చూశాను. మా మామ, ''ఆవిడే గావుసు, మన సంభాషణ విన్లేదు కదా!'' అన్నాడు. నేను గబగబా కిందికి దిగి దొడ్లోకి పరిగెట్టాను. ''మా అమ్మ నూతులో పడ్డదండోయ్! వెళ్ళిపోయిందదడోయి'' అని చప్పట్లేస్తూ మణెమ్మ గారు ఎంతో ఇదిగా వాపోవడం, ఇటూ అటూ కంగారుగా నడవడం మొదలెట్టింది. నేనూ నూతి దగ్గిరికి వెళ్ళేసరికి అంతట్లో ఎల్లా తెలుస్తుందో, ఇసగేస్తే రాలకుండా హద్దులేని జనం పోగయారు. అంతా కూడా నూతి గోడమీద వాలి నూతిలోకి తొంగి చూస్తున్నారు. ఎక్కడా శబ్దం అన్న మాట లేదు. నూతులో పడ్డ ధుమాలమ్మగారు ఎల్లా కనిపిస్తుందో చూడాలని నాకూ అనిపించింది. నేను కూడా ఓ కుర్రాణ్ణి డబాయించి కాస్త సందు చేసుకుని, తలమాత్రం నూతిలోకి దూర్చి చూశాను. ఇవిడ మునిగి పోయింది. అక్కడక్కడ బుడగలు వస్తున్నాయి. నేను నా తల బయటికి ఊడలాక్కుని మా మామ ఇంకా దిగలేదేమా అని చూస్తున్నాను. పక్కని మణెమ్మా, సరప్పగారూ ఒకర్ని ఒకరు నువ్వే అంటే నువ్వే అని చాలా దీనిగా అనుకుంటున్నారు. ఆ పళంగా జనం అంతా ఏక కంఠంతో ''ఆ'' అన్నారు. అదేమిటో అని నేను మళ్ళీ లోపలికి తల పెడితిని గదా, ఆవిడ తేలింది. వచ్చిన వాళ్ళల్లో ఎవళ్ళూ ఏమీ వెంట లేకుండా ఖరాగా చక్కా వచ్చారు-

''సిరికిం జెప్పడు'' లాగ. ఒకాయన పక్కనున్న పొట్ల పాదుకోసం అల్లిన డొక్క నారతాడు ఊడలాగి ఆవిడికి అందించబోయాడు. ఆవిడ అవతల కొస పట్టుగోవాలని యత్నించింది గాని, తాడు పట్టుమీద లేకుండా కుక్క తోకలా వేళ్ళాడ్డం వల్ల ఆవిడకి అదీ పట్టుదొరక్క ఆవిడ మళ్ళీ మునిగిపోయింది. ఈలోపుగా ఆయన తాడు పైకి తోడుకుని దాని చివర ఓ ఇటికి బ్రొంత కట్టి ''ఈమాటు తేల్తే ఆవిడికి తాడు పట్టందుతుంది'' అంటూ మళ్ళీ వేశాడు.

ఆయన అన్నట్టుగానే ఆవిడ మళ్ళీ తేలింది. జనం అంతా ''అదుగో'' అని ఒక్క కేకేశారు. ఆవిడికి తాడు దొరికింది. ''అమ్మయ్య'' అనుకున్నారు, అందరూను. కానైతేం ఆవిడ కేవలం తమ నీళ్ళల్లోనే ఉండి ఆ తాడు తగుమాత్రంగా పట్టుగుంటే తీరిపోనా, దానికి వేళ్ళాడ్డం మొదలెట్టింది గావును గబ్బిలం లాగ. ఆ వెధవ తాడు టుప్పుమని తెగనూనూ, ఆవిడ మళ్ళీ యధాప్రకారం హరోహరని గంగా ప్రవేశం అవనూనూ! ఇంతలో మా మామ పట్టు బట్ట పింజెట్టి కట్టుగుని, నేను బట్టలారేసుగునే జనపనార తాడు ఊడదీసి చేత్తో పుచ్చుగుని వచ్చాడు.

**నేను:** ఇంతసేపాయె, ఏంజేస్తున్నావ్, మామా

**అతను:** ఇంతసేపాయె, మీరు ఏంజేశారో అల్లాంటిదే!

ఆ మట్టుగా ఇందాకటి తాడేసినాయన, తనే శ్రమ పడుతూన్నట్టు నలుగురూ అనుకోవాలని, మా మామ చేతులోంచి ఆ జనపనార తాడు దొరక పుచ్చుకుని ఓ కొస పట్టుకుని, ఆ తాడు చుట్ట చుట్ట పళంగా నూతులో వేశాడు. సరిగ్గా ఆ సమయానికి ఆవిడ పైకి తేలడమే కాక, తాడు చుట్ట వెళ్ళి ఆవిడ కంఠానికి పడింది. అప్పుడు ఆ తాడు పట్టుకుని, ఆవిడ 'అబ్బబ్బబ్బ' అంది. నూతులోంచి వస్తూన్న ధ్వనేమో, అది ఫక్తు ఎల్లా ఉందీ, గ్రామ ఫోనులో 'హహహహ' అనే నవ్వు ప్లేటులా ఉందంటే నమ్మండి. అంతే!! దాంతోటి, ఆవిడ గ్రామఫోనుకి రికార్డులు ఇవ్వకుండానే, ఇవ్వకపోడంలో ఉండే అపకీర్తి ఆవిడికి తొలిగిపోయింది. ''వేళ్ళు పట్టొదుల్తున్నాయండోయ్, ఇక నేను ఆగలేను, ఈ వేసిన తాడేనా గట్టిదేనా కాస్తంత!'' అని ఆవిడ అరిచింది. ఏమిటి అంటే ఏమిటి దర్శి అన్నారు కొందరు. ఇంతలో ఒక సూక్ష్మ బుద్ధి నూతులో ఒక పక్కని పైనించి కిందికి కొంత కొంత ఎడంగా మెట్టుండడం కనిపెట్టి అల్లాంటి మెట్టు మరోటి నీటి మట్టానికి కింద కూడా ఉండి తీరుతుందని ఊహించి, తాడేసినాయన చేతులోంచి కొన ఊచి పుచ్చుగుని, మెల్లిగా తను ఆ మెట్లున్న పక్కకి జరిగి ఆవిణ్ణి అక్కడికి చేర్చాడు. అప్పుడావిడికి ఆ మెట్టు, పాదానికి గోచరించి, ఆవిడ దాని మీద చాలా బరువు ఆనేటట్టు ఒక పాదం మీద నుంచుని తూలి పోకుండా మాత్రం తాడు పట్టుగుంది. జనానికి మనస్సు కొంత కుదుట పడింది. ఇక నావిడ పెల్లగిల్లి పైకి రావడం మాట!

**ఒకడు:** ఇప్పుడు లోపలికి ఓ కుర్చీ పంపిస్తే!

**ఇంకోడు:** ఏడిసినట్టే ఉంది. ఆవిడ అందులో కూర్చోడం ఎల్లా!



## ఆర్యుల ఆహారం

మునిమాణిక్యం నరసింహారావు గారు హాస్య రచయితగా సుప్రసిద్ధులు. కాంతం పాత్రను సృష్టించి, చక్కిలిగింతలు పెట్టే సాంసారిక హాస్యాన్ని తెలుగు వారికి అందించారు. రచయితగా మాత్రమే గాక నిత్య జీవితంలో కూడా హాస్యశీలి. అవి బందరు హిందూ హైస్కూలులో ఆయన హిస్టరీ మేస్టారుగా పనిచేస్తున్న రోజులు. వారికి అదే పనిగా గోళ్లు కొరుక్కునే అలవాటు వుండేది. ఒకరోజు ఆర్య నాగరికత గురించి పాఠం చెబుతున్నారు. మధ్య మధ్య విద్యార్థులను ప్రశ్నిస్తూ గోళ్ళు కొరుక్కుంటూ, పాఠం సాగిస్తున్నారు. పాఠం మధ్యలో ''ఆర్యుల ముఖ్య ఆహారం ఏమిటి'' అని విద్యార్థిని అడిగారు. ఆ విద్యార్థి ''గోధుమలు, వరి, సజ్జలు...'' అన్నాడు. ఇంకా అన్నారు మేస్టారు. ''యవలు, రాగులు, జొన్నలు...'' అన్నాడు. ''ఇంకా... ఇంకా'' అంటున్నారు మునిమాణిక్యం వారు పరధాన్యంగా. ఆ విద్యార్థికి ఇంకా ఏం చెప్పాలో తోచక ''గోళ్ళు'' అన్నాడు. మునిమాణిక్యం వారితో సహా అందరూ గొల్లున నవ్వారు.

**మరోడు:** ఓ మేనాలాంటిది దింపితే!

**నేను:** మీ పుణ్యమాయిరి, నిమ్మణంగా మాట్టాడండి.

**తాడేసినాయన:** ఆవిడ పుణ్య స్త్రీ గనక జుట్టుకి గాలం వేస్తే ప్రాణం దక్కేటప్పుడు కాస్త గీసుకుపోవడం లెఖ్ఖాపత్రం ఏమిటన్నాడు!

మెట్లు చూసినాయన నిచ్చెన దింపాలండీ! తెలియకుండా చెబుతారేం

**సరప్పు:** (తను కూడా నూతులో తల పెట్టి) నీకు పిచ్చికోపం గాని, నేను మాత్రం ఏమన్నానే! నిచ్చెనేస్తారు. ఎక్కు చక్కగా.

**దు:** మళ్ళీ నా నెత్తి మీదికి నిచ్చినోటెందుకయ్యా, నిచ్చెనా నీ యెదమూనూ.

నేను ఛస్తానంటే చావనియ్యరేం బాబూ మీరంతా వెళ్ళిపోండి. నేను ఊతం బలవంతంచేసుకుని ప్రాణం వొదుల్తాను. మళ్ళా మునుగుతాను. నాలుగు గుక్కలు తాగుతాను. ఛస్తాను తీరిపోతుంది.

**స:** (ఎడం చేతులో పాడుం వేసుగుంటూ) నిచ్చెన వెయ్యండీ మహ చక్కగా వస్తుందీ పెళ్ళికూతుర్లాగా!

**ధు:** ఓరి వీడి పెళ్ళి పేలాలు వేగా! వీడి మొహం తగలెట్టా! కాపరానికి వచ్చినప్పణ్ణించి చూస్తాను. ఏక కోత రంపం కోత. పుస్తె ముడేసినప్పణ్ణించి చూస్తాను. ఏక తిట్లు, వీడి తిట్లు నేలపడ! వేపించుకు తినేస్తున్నాడు మరీను! ఎన్నాళ్ళని ఎన్నాళ్ళని ఒక రోజా రొండు రోజులూనా! ముగుడైతే మాత్రం! వెధవ ముగుడు! ఇంత అన్యాయమా! హవ్వ! ఒళ్ళు మండుకొస్తుంది.

**స:** (చేతులో పాడుం యావత్తూ కుడి రంధ్రం ద్వారానే పీల్చి) నువ్వు నీళ్ళల్లో మండే జ్యోతివే! కాని, ముగుణ్ణి తిడుతున్నావ్, అనుభవిస్తావ్ లే!

**ధు:** అయ్యా వింటున్నారా! ముగుడయేది, వారయేది, వీరయేది, నాది యింకోరి చేత మాట పడే ఘటం కాదు. మరేం చెప్పద్దూ! మా వంశం మహ అభిమానం గల వంశం. అందులో నాకు మహా రోషం. మంచికి మంచిదాన్నే గాని, ఆజ్ఞలు అధికారాలు నాదగ్గిర సాగవ్!

**స:** (సకిలించి, చప్పరించి) నీ రోషం ఉక్కు రోషం నాకుమల్లే ప్రపంచం అంతా వచ్చి నీకు కైవారం చేస్తారనుకున్నావేం!

**ధు:** వాడు మాట్టాడితే నేను మళ్ళీ పడతానర్రా! ఇంకా నా జన్మెందుకర్రా!

**మణెమ్మ:** అమ్మోయ్!

**ధు:** ఓయ్! ఏం తల్లీ!

**మ:** మరేం

**ధు:** ఊ

**మ:** నువ్వు చచ్చిపోవద్దేవ్! పోతే నాకు భయమేవ్ (అని యేడుస్తుంది)

**ధు:** భయమా అమ్మా! మామ్మే (అని ఏడుస్తుంది.)

**మ:** నువ్వు పోతే నేనూ పోతాను!


**ధు:** అమ్మా, అమ్మా! నేనందుకు ఒప్పుతానా! అందులో నువ్వు ఉత్తదానవా నేను రొండు పాపాలు కూడా ఎక్కడ చుట్టుకోను మెడకీ! అందుకోసమేనా వస్తాన్లే అమ్మా! చచ్చిపోన్లే ఏడవకు.

(అని తనలో) ఏదో ఇంత సుబ్బరంగా అయిన కాడికి చద్దామన్నా వీల్లేకొచ్చింది గదా ఈ పిల్ల మూలంగానూ! నే లేకపోతే ఈ వెళ్లిబాగుల్ది బొత్తిగా బేజారెత్తిపోతుంది కదా ఖర్మం!

ఈసరికి తాడూ నిచ్చనా తెచ్చి, నిచ్చనమట్టుకి తాడు ముడేసి నూతి మీదికి ఓ దూలం తెచ్చి వేసి, దాని మీద ఇటో ఇద్దరూ, అటో ఇద్దరూ పరాధ్యానం లేకుండా పీఠం వేసిం తరవాత, దాని మీంచి నిచ్చెన దింపారు. అప్పుడు మా మామ మెట్లు చూసిన ఆయనతో ''ఆయ్యా, తమరే ఆవిణ్ణి బ్రతికించారు గనక, పూర్తిగా ఉద్ధరిస్తే బాగుంటుంది'' అన్నాడు. ఆయన దిగడానికి చొక్కా గ్రటా తీసి బట్ట బిగించి కట్టుగున్నాడు. అప్పుడు సరప్ప, తన పాడుం కాయ కున్న బిరడా తిప్పుతూ ''సిగ్గా శరం ఉండాలి. ఎదురుగుండా కొండంత ముగుడు, చుట్టూ బోలెడు జనం, పరాయి స్త్రీ మీద చెయ్యి వెయ్యడానికి తయారవడమా! అందులోనూ, నూతులో ఇరుకుగా ఉండకమాన్దు, జనం ఓరి కోరు తగలక మాన్రు, అదే చాలని తెగించే వాళ్ళు కొందరూ! ఛీ'' అన్నాడు.

అందరికీ పోదామా అనిపించింది.

కాని, మా మామ నాకేసి కన్ను గలిపి సరప్పుగారి రెక్కట్టుగుని, నాతో ''పట్రా'' అన్నాడు. నాకు స్ఫురించింది మేం ఇద్దరం ఆయన్ని గంజీకావిడేసి, ఎగరేసి నూతిలో వేళ్ళాడుతూన్న, నిచ్చెన మీద వాలింపించి, తాడొదిలేశాం. మావాడు. ''నువ్వే వెళ్ళి తీసుకు రావయ్యా ఆవిణ్ణి!'' అన్నాడు. నిచ్చన బరబరా కిందికి వెళ్ళింది. ఆవిడ మళ్ళీ చెలరేగింది. ''స్వర్గానికెళ్ళినా, జన్మాంతరం లోనూ, వీడేటర్రా నాకూ! ఓ మూల కప్పలకీ వాటికీ హడిలి చస్తుంటేని, ఈ భూతాన్ని వొదలడం ఎందుకర్రా నా మీదకీ! వేళ్ళు కొంకర్లు పోయాయి. తాడట్టుగో లేను. మెట్టు మీదెట్టి పాదం కొయ్యబారింది. నుంచోలేను, నా ప్రాణాలు పోతున్నాయ్!'' అంటూ కేకలేసింది. అయినా సరే, సరప్ప ఆ మాటలు వినిపించుగోక, ఆవిడ ఖాళీ పాదం పట్టుకుని, ఆవిడ కిమ్మనకుండా ఊరుకోడం శుభ సూచకం అనుకుని, ఆ పాదం తీసొళ్ళి నెమ్మదిగా నిచ్చన మెట్టు మీద పెట్టించి, అక్కడికి తనకి విజయం సిద్ధించిందనుకుని తనో పెద్ద శృంగార నాయకుడైపోయినట్టు భ్రమించి, చిరునవ్వు నవ్వి, ''ఒసేవ్, జలక్రీడ విషయం పోల్చాలన్నా, పాద గ్రహణం గురించి పోల్చాలన్నా, నాకు ఒక్కటే ఉపమానం



## నిమిత్తమాత్రులు

కొన్నేళ్ళక్రితం రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారు ఒక సిన్మాకి మాటలు రాసే నిమిత్తం మద్రాసు వెళ్ళారు. కొన్నాళ్ళుండి తిరిగి విశాఖ వెళ్తున్న శాస్త్రి గారిని ఓ శిష్యుడు ''గురువు గారూ ఎలా వుంది సిన్మా ప్రపంచం'' అని అడిగాడు. అందుకు శాస్త్రి గారు చిదానందంగా నవ్వి ఇలా అన్నారట.

''ఏముంది- బానే వుంది- సిన్మా వాళ్ళతో చాలా సుఖం. మన గదికి మన్ని అద్దె చెల్లించనివ్వరు- వాళ్ళే చెల్లిస్తారు. మన సిగరెట్లు మనం కొనే పని లేదు- వాళ్ళే కొనిస్తారు. మన మందు మనం కొనక్కర్లేదు. మన తిండి మనల్ని తిననివ్వరు- వాళ్ళే ఏర్పాటు చేస్తారు. మన డైలాగులు మనల్ని రాయనివ్వరు- వాళ్ళే రాసుకుంటారు.''

స్ఫురణకొస్తోంది'' అన్నాడు. మా మామ ''అమ్మో, అసాధ్యుడే ఈయనా!'' అన్నాడు. ఈ వ్యవధిలో ఆవిడ ''వన్ టూ, త్రీ'' అని ఊపు తీసుగుని, ఆయన వాక్యం పూర్తి చేసిన కాస్సేపటికి కంగు చెడుగుడిలో మడమతాపు తన్నినట్టు ఆయన మూతి మీద ఒక్క టిచ్చుగుంది. పాపం సరప్ప దెబ్బతోటి ఉండ చుట్టుగుపోయి మూటలా నీళ్ళల్లో పడ్డాడు. కొన్ని పళ్ళు ఊడడం చేత కాబోలు నీళ్ళు అక్కడక్కడ ఎరుపెక్కాయి. ''హోరి'' అన్నాను నేను. మా మామ ''జలక్రీడ రక్తి కట్టిం''దన్నాడు. ఇంతలో సరప్ప తెప్పున తేలి, పై వాళ్ళకి దణ్ణం పెట్టి, నిచ్చెన పట్టుకున్నాడు. ఇదో బ్రహ్మ హత్య కూడా మనకెందుకని నిచ్చెన పైకి తోడెయ్యమన్నాం. సరప్పగారు అఫీషూ గట్టునపడ్డాడు. మేం ఆయనతో మరి మాట్టాడలేదు. మెట్లుచూసి నాయన్ని మానిపించి, తాడేసి నాయన తనే దిగాలనుకున్నాడు. కాని మా మామకి కూడా ఆయన స్వభావం కొంచెం తెలిసినట్లుంది, మెట్లు చూసి నాయన్నే దిగమని మళ్ళీ ప్రార్థించాడు. ఆయన తను పట్టుగున్న తాడుకొస మా మామ చేతికిచ్చి, తను నిచ్చెన ఎక్కి కిందికి వెళ్ళి ''ధుమాలమ్మగారూ మీకు దణ్ణం, మీ సాటి ఏ లోకంలోనూ లేరు.


ఉత్తర తెలంగాణలోనే పిల్లల కోసం అన్ని వసతులు కల్గిన ఏకైక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

నవీన పిల్లల నర్సింగ్ హోమ్

వాటర్ ట్యాంక్ ప్రక్కన, నక్కలగుట్ట, హన్మకొండ, ఫోన్: 70137



ఇంతకుముందు పెడియాట్రిక్ వెంటిలేటర్, ఇంక్యుబేటర్స్ నియోనేటాలజిస్ట్ మరియు ఇతర సూపర్ స్పెషలిస్టుల కన్సల్‌టెన్సీ సౌకర్యాలతోపాటు నూతనంగా మరికొన్ని పిల్లల శస్త్ర చికిత్సా విభాగంలో సౌకర్యాలు.

DAY CARE SURGERY

- ★ హెర్నియా + హైడ్రోసిల్స్ (వరిబీజం) + సర్కమ్ సిసన్ (సున్తి)
- ★ Undescended Tests (వృషణాలు సరిచేయటం)
- ★ Tongue-Tie + Umbilical Hernias

ఒకే రోజు హాస్పిటల్‌లో ఉంటే చాలు

MAJOR SURGERIES

★ నియోనెటల్ సర్జరీ ★

పుట్టుకతోనే చాతిలో, కడుపులో, లివర్‌లో, మూత్రపిండాలలో, ప్రేగుకు సంబంధించిన (BY BIRTH DEFECTS) లోపాలను సూపర్ స్పెషలిస్టు డాక్టరుచే సర్జరీ చేయించబడును.

ఉచితంగా

సీరియస్‌గా వున్న పేషంట్ల కోసం మీరు కోరిన వెంటనే ట్రాన్స్ పోర్ట్ ఇంక్యుబేటరీ కల్గిన అంబులెన్స్ పంపబడును.

మేనేజింగ్ డైరెక్టర్: డా. కె. అశోక్ రెడ్డి MBBS., DCH. ⇨

పిల్లల వైద్య నిపుణులు



FRONTLINE 69214

నే బాషా ఎరుగుదును. దయచేసి నిచ్చెన ఎక్కండి'' అన్నాడు. ''మీరంతగా పట్టుబడితే నేను ఏం జెప్పనూ! అల్లాగే! కాని నిచ్చెన మెట్టు ఘట్టిదేనా నన్నూ నిచ్చెన్నీ కూడా ఈడవాలేమో, తాడు కాస్త జమిలిగా ఉండేది తేకపోయారూ!'' అంది ఆవిడ. ఆయన, ''ఫర్వాల్లేదు ఎక్కండీ!'' అని, ఆవిడ ఎక్కేసింతరవాత ఊరుకోక ''ఇంత తాపత్రయంగల ఘటానివి ఎందుకు పడాలమ్మ అసలూ'' అని కాస్త పుల్ల విరుపుగా అన్నాడు. అక్కడితోటి, ఆవిడకి మళ్ళీ పూని, ఉక్కురోషం బలిసి, ''నాకు వణుకొస్తోందండోయ్, నేను ఆగలేనండోయ్, ఈ నిచ్చెనకి మెట్లు ఏడేనండోయ్, అవి ఏడవడం నాకు అశుభం అండోయ్! నన్ను బతికుండగానే చావమన్నార్టండోయ్!'' అని గోల ప్రారంభించింది. నూతులో ఆయన ''నువ్వే కాదు, అంతా అంతే నోరు మూసుగోవమ్మా!'' అన్నాడు. అని ఆవిడ వొదిలిపెట్టిన తాడట్టుగుని ఆవిడ ఇదివరకు నుంచున్న చోట తను నుంచున్నాడు. ఆవిడ గోష లెక్క చెయ్యక నలుగురైదుగురం కలిసి అమాంతంగా నిచ్చెన పైకి లాగబోయాం. ఆవిడికి కోపం మరీ రెచ్చిపోయింది గావును, నిచ్చెన వొదిలిపెట్టి తాటిపండు పడ్డట్టు మళ్ళీ పడింది నీళ్ళల్లో! లాగుతూన్న బరువు అధాత్తుగా తగ్గడం చేత, లాగేవాళ్ళం మే అంతా ఓడి మీద ఓడు పడ్డాం లుంగలు చుట్టుగుని ''ఒ, అదేమిట్రా'' అని మా మామ మాకేసి చూసి జాలి పడుతూ తాడు కొన వొదిలెయ్యడం చేత, నూతిలో మెట్టు మీద నుంచున్నాయన కూడా నీళ్ళలో పడ్డాడు. అప్పుడు మేం లేచి, దులుపుగుని, నిచ్చెన మళ్ళీ దింపి, రెండు తాళ్ళు మళ్ళీ వేసి, ఓ తాడట్టుగుని ఆయన్ని నిలబడమని, రెండో తాడుతో ఆవిణ్ణి నిచ్చెనకి అంటగట్టమని కేకేశాం. పాపం ఆయన అట్లానే చేశాడు. నిచ్చెన ఎల్లాగైతేం, పైకి ఈడిచారు. కట్టు విప్పి ఆవిణ్ణి విడిపించారు. తక్షణం ఆవిడ సరప్ప దగ్గిరకెళ్ళి ''ఏడుకట్ల నిచ్చెనా, నువ్వా తెప్పించావ్, నీతాడు తెగా!'' అని ఓ తాడుచ్చుకుని అది తెగేటట్టు కొట్టింది. సరప్ప కొంచెం పొడుం చేతులో విదుపుగుని, 'అబ్బ, ఏమిటదీ, ఊరిఖేనూ, అని కాస్త కసురుగుని, పళ్ళ బాధ చేత నోరు మూసుగున్నాడు.

అంతా చక్కాపోయారు. అక్కడికి పదకొండు గంటలయింది. మేం హోటలికి వెళ్ళి ప్రాశన చేశాం. ఆ సాయంత్రం మావాడు వాళ్ళ ఊరు వెళ్ళిపోయాడు. కొంత కాలానికి, ధుమాలమ్మ నూతిలో పడడానికి కారణం తెలిసిందా అని నాకు అతను ఉత్తరం రాశాడు. నేను దాసీ దాన్ని కనుక్కుంటే చెప్పింది. ఆవిడ మామూలు కోపంలో ఉన్నప్పుడు ఆయన ఒక్కడే బతిమాలుకుంటాడట. విశేష కోపంలో పడ్డప్పుడు, కూతురు కూడా ఓ చెయ్యి పట్టుకుంటుందిట. ఆ రోజున ఆవిడ నూతి గోడ మీంచి నూతిలోకి వాలి ఉండగా, కూతురు ఎడం చెయ్యీ, భర్త కుడి చెయ్యీ పట్టుకుని బతిమాల్తున్నార్ట. ఆవిడ ఇద్దరు పట్టుగున్నపుడు చెయ్యవలసిన హరామీ ఎంతుందో అంతా చేస్తుందిట. ఆయనకి విసిగెత్తి ''పోన్లేవే, ఇంతకంటే నన్ను చావమన్నావా యేమిటె'' అని అధాత్తుగా కుడిచెయ్యి వొదిలేశాట్ట. ఆవిడ, అజాగ్రత్త వల్ల నూతిలోకి పిల్లిమంత్రం వేసిందట. అందుకని, ఆవిడ పడాలని పడకపోయినా, పడాలని పడేవాళ్ళ యశస్సు సునాయాసంగా సంపాదించడమే కాక, పరిచయులదగ్గిర అన్నమాటకి క్రియ కనపరిచి, ఆత్మగౌరవం నిలబెట్టుకుందిట. ఈ సంగతి నేను మా వాడికి తెలియపరిచాను.

